సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

లబ్ధిదారురాలికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, జనవరి 28: రెబ్బెన గ్రామ పంచాయతీలోని సింగల్ గూడకు చెందిన కొట్రంగి తులసీబాయికి రూ.18వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం తన నివాసంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అందించారు. ఇక్కడ రెబ్బెన మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, అరుణ-మురళి, మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్‌రావు, తదిరులు ఉన్నారు.

ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

బెల్లంపల్లి, జనవరి 28 : బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 11 జీపీల్లో జరిగిన అవకతవకలపై రూ.14,237 జరిమానా విధించగా, రూ.1237 జరిమానా విధించినట్లు డీఆర్డీవో కిషన్ తెలిపారు. మిగతా రూ.13,000 జరిమానా త్వరలోనే ఈజీఎస్ సిబ్బంది నుంచి రికవరీ చేస్తామని వెల్లడించారు. రూ.3.67 కోట్ల పనులకు సంబంధించి, ఆడిట్ చేపట్టినట్లు పేర్కొన్నారు. మండలానికి నూతనంగా రూ.20 కోట్ల ఎంసీసీ వర్క్స్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులను లక్ష్యంగా చేసుకొని నూతన పాఠశాల భవనాలు, ప్రహరీ నిర్మాణాలు, ఫార్మేషన్ రోడ్లు, నర్సరీలు చేపట్టాలని ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కిరణ్, ఈజీఎస్ అంబుడ్స్‌మన్ కే శివరాం, స్టేట్ టీం మేనేజర్ ఈ వేణు, ఎంపీడీవో మహేందర్, ఈజీఎస్ ఏపీవో ఎస్తర్ డేవిడ్, టెక్నికల్ అధికారి అనిల్, డీఆర్పీలు కిషోర్, జితేందర్, అభిమాన్, కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

రెబ్బెన, జనవరి 28: గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు మంగళవారం రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఎన్నికల అధికారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా తాళ్లపెల్లి కిష్టగౌడ్, ఉపాధ్యక్షుడిగా గడ్డం రమేశ్‌గౌడ్, కార్యదర్శిగా మడ్డి కృష్ణాగౌడ్, డైరెక్టర్లుగా మోడెం సుదర్శన్‌గౌడ్, పుదారి శంకర్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మోడెమ్ సుదర్శన్ గౌడ్, రేణుకా ఎల్లమ్మ ఆలయ చైర్మన్ అన్నపూర్ణ మురళీగౌడ్, కాంగ్రెస్ నాయకుడు మోడెమ్ చిరంజీవిగౌడ్ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు.

బాలకార్మికులతో పనిచేయిస్తే చర్యలు

దహెగాం, జనవరి 28: బాల కార్మికులతో పనులు చేయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆపరేషన్ స్మైల్ టీమ్ లీగల్ అధికారి శ్రీనివాస్, ఎస్ఐ రాజయ్య హెచ్చరించారు. స్మైల్ టీమ్ బృందం సభ్యులు మంగళవారం మండల కేంద్రంలోని వారసంతతో పాటు పలు షాపుల్లో తనిఖీలు చేశారు. రెండు షాపుల్లో బాల కార్మికులను గుర్తించి యజమానులతోపాటు చిన్నారుల తల్లిదండ్రులకు బాల కార్మిక చట్టంపై అవగాహన కల్పించారు. ఇక్కడ చైల్డ్ లైన్ అధికారి తిరుపతమ్మ,హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్లు కొమరయ్య, అమృత, తదితరులు ఉన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

జైనూర్, జనవరి 28: మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడ్మెత విశ్వనాథ్ మంగళవారం కలెక్టర్ వెంకటేశ్ ధౌత్రేకు వినతిపత్రం అందించారు. ఏజన్సీ ప్రాంతమైన జైనూర్, సిర్పూర్-యు, లింగాపూర్ మండలాల ప్రజల సౌలభ్యం కోసం జైనూర్‌లో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా, కలెక్టర్ సానుకులంగా స్పందించారు. ఇక్కడ మార్లవాయి సార్‌మేడి జుగ్నక దేవ్‌రావ్, మాజీ సర్పంచ్ ఆత్రం జాలింషావ్, మండల సీనియర్ నాయకుడు మెస్రం అంబాజీరావ్, తదితరులు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

రెబ్బెన, జనవరి 28: మెడికల్ కార్డు (సీపీఆర్ఎంఎస్) కోసం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్డు లేని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి గానీ, అతడి భార్య గానీ రూ.60వేలు బ్యాంకులో డీడీ చెల్లించి, వారు పని చేసిన గని లేదా డిపార్టెట్‌మెంట్‌కి వెళ్లి సంబంధిత పత్రాలు అందించాలన్నారు. ఈ మెడికల్ కార్డు ద్వారా సుమారు రూ.8లక్షల వరకు సింగరేణికి అనుబంధంగా ఉన్న దవాఖానల్లో వైద్య సౌకర్యం అందుతుందని తెలిపారు.

మెడికల్ కార్డు కోసం..

శ్రీరాంపూర్, జనవరి 28 : సింగరేణి ఉద్యోగులు మెడికల్ కార్డు (సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ) కోసం దరఖాస్తు చేసుకోవాలని డీవైజీఎం అరవిందరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.60వేల ఎంప్లాయీస్ కాంట్రిబ్యూషన్ కింద చెల్లించాలని పేర్కొన్నారు. ఇంతకుముందు వేతనాల్లో మెడికల్ కార్డు డబ్బు రికవరీ అయివుంటే తిరిగి చెల్లించనవసరం లేదని తెలిపారు. సంబంధిత గనులు, డిపార్ట్‌మెంట్లపై పర్సనల్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పాఠశాలకు వంట సామగ్రి పంపిణీ

కోటపల్లి, జనవరి 28 : కోటపల్లి మండలం పారుపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెన్నూర్‌కు చెందిన కమ్మ సేవాసంఘం సభ్యులు బెజవాడ రమాదేవి-లక్ష్మీనారాయణ దంపతులు రూ.16 వేల విలువ గల వంట సామగ్రిని అందచేశారు. సేవా సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావ్, అధ్యక్షుడు వినయ్, కార్యదర్శి వెంకటేశ్వర్ రావ్, సమన్వయకర్త కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 28 : వచ్చే కేంద్ర బడ్జెటలో బీసీల కోసం రూ.2లక్షల కోట్లు కేటాయించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. కేంద్రం రూ.35 లక్షల కోట్ల నుంచి రూ.40 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతున్నా, బీసీలకు కంటితుడుపుగా కేవలం రూ.15 వేల కోట్ల నుంచి రూ.16 వేల కోట్లే కేటాయిస్తున్నదని విమర్శించారు. వీటిని వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. నాయకులు గుమ్ముల శ్రీనివాస్, శాఖపూరి భీంసేన్, అక్కల రమేశ్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు ఆత్మీయ సన్మానం

శ్రీరాంపూర్, జనవరి 28 : నస్పూర్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్‌గా పదవీ కాలం పూర్తిచేసుకోగా, బండారి సంధ్యారాణిసుధాకర్‌కు మంగళవారం శ్రీరాంపూర్ కాలనీవాసులు ఆత్మీ సన్మానం చేశారు. వార్డు అధ్యక్షుడు గడ్డల మధు, శ్రీరాంపూర్ కాలనీ యూత్ సభ్యులు, బజ్జూరి లక్ష్మణ్, సాదు వీరభద్రస్వామి, దిలీప్, నూనె వెంకటేశ్, బంగారం సురేశ్ సన్మానించారు. జవాడి సాంబయ్య, బోడ రాజేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ షెడ్ల నిర్మాణానికి భూమిపూజ

తిర్యాణి, జనవరి 28: చింతపల్లి (జంగుబాయి) సుంగాపూర్ (హనుమాన్) గోపెరలో దండారి ఉత్సవాల ఆలయ ప్రాంగణాలకు డీఎంఎఫ్‌టీ నిధులు రూ.4 లక్షల చొప్పున మంజూరైన కమ్యూనిటీ షెడ్ల నిర్మాణాలకు మంగళవారం మోకుదెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జువ్వాజి అనిల్‌గౌడ్ భూమిపూజ చేశారు. అలాగే మండల కేంద్రంలో మర్సుకోల రాంజీగోండ్ ఏర్పాటు చేసిన సీఎస్‌సీ సెంటర్‌ను ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు కోట్నాక గణపతి, కుర్సెంగ బాధిరావు, నాయకులు చిత్తారి సాగర్, పెరుమాండ్ల వెంకటేశంగౌడ్, బొల్లం శంకర్, బుద్ధె విజయ్, సాయికిరణ్, హరీశ్ కుమార్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఒకచోట.. చెత్త మరోచోట

- పేరుకు బెల్లంపల్లి బల్దియా.. డంప్‌నకు కాసిపేట
- డంప్‌యార్డుగా మార్చడంపై ప్రజల ఆగ్రహం

సోమగూడెం వద్ద చెత్త డంపింగ్ చేస్తున్న బెల్లంపల్లి మున్సిపల్ ట్రాక్టర్

కాసిపేట, జనవరి 28 : పేరుకు మున్సిపాలిటీ.. కానీ, అక్కడ సేకరించిన చెత్త పక్క మండలంలో డంప్. నిత్యం తెచ్చే చెత్తతో ఏకంగా డంప్‌యార్డుగా మార్పు. ఇది బెల్లంపల్లి మున్సిపల్ అధికారుల నిర్వాకం. దుర్గంధం వెదజల్లుతుండడంతో స్థానికుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

బెల్లంపల్లి మున్సిపాలిటీ నుంచి సేకరించిన చెత్తను కాసిపేట మండలంలో డంపింగ్ చేస్తుండడంపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాసిపేటను డంపింగ్ యార్డ్‌గా వాడడంపై అధికారులను విమర్శిస్తున్నారు. ఎక్కడి నుంచో చెత్త తీసుకువచ్చి ఇక్కడ వేయడమేమిటని, ఈ ప్రాంతం మొత్తం దుర్గంధం వస్తుందని మండిపడుతున్నారు. కాసిపేట గ్రామ పంచాయతీలోని సోమగూడెం బ్రిడ్జి వద్ద రోజువారీగా బెల్లంపల్లి నుంచి ట్రాక్టర్ల ద్వారా చెత్త తెచ్చి డంపింగ్ చేస్తున్నారు. మొత్తంగా చెత్త డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్నది. వెంటనే ఇక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. చెత్త కోసం ఇక్కడ ఖాళీ స్థలం వినియోగించుకోవాలని ఇంతకుముందు రెవెన్యూ అధికారులు సూచించారని తెలిపారు. అందుకే ఇక్కడ చెత్త వేస్తున్నామని, సమస్య వస్తున్నదని ప్రజలు అంటున్నారని పేర్కొన్నారు. వేరే ప్రత్యామ్నాయం చూస్తున్నామని వివరించారు.

రాజీ మార్గమే రాచ మార్గం

- మంచిర్యాల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారం రెడ్డి

మాట్లాడుతున్న జడ్జి అర్పితా మారం రెడ్డి

కాసిపేట, జనవరి 28 : రాజీ మార్గమే రాచ మార్గమని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారం రెడ్డి పేర్కొన్నారు. కాసిపేట మండలం ముత్యంపల్లి రైతు వేదికలో మంగళవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. రైతులకు సాగు, విత్తన, రైతు చట్టాలు, భూమి హక్కులపై అవగాహన కల్పించారు. భూమి కొనుగోలు చేసే క్రమంలో ఆ భూమి వంశపారంపర్యంగా వచ్చిందా.., లేదా కొనుగోలు ద్వారా వచ్చిందా.. తెలుసుకొని కొనుగోలు చేయాలని సూచించారు. ఏదైనా న్యాయ సమస్య వస్తే 15100కు డయల్ చేసి, ఉచిత న్యాయ సలహా పొందవచ్చన్నారు. పిల్లల కోసం సమయం వెచ్చించి విలువలు, సంస్కారాన్ని నేర్పించాలని సూచించారు. రైతులు పంట వేసేటప్పులు విత్తనాలను పరిశీలించి కొనగోలు చేయాలన్నారు. మార్చి 8న నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం కేజీబీవీలో విద్యార్థులకు పలు న్యాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మెంబర్ ఆర్ఆర్ రాములు, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజా నరేందర్, మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్, ఏఈవోలు రమ్య, సంధ్యారాణి, రైతులు పాల్గొన్నారు.

ప్రతీ ఆడపిల్లను చదివించాలి

మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ సౌజన్య

కోటపల్లి, జనవరి 28 : ప్రతీ ఆడపిల్లను చదివించి, ప్రయోజకులను చేయాలని మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ జీ సౌజన్య పేర్కొన్నారు. బేటీ బచావో-బేటి పడావో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కోటపల్లి మోడల్ స్కూల్, కాలేజ్, ఆశ్రమ పాఠశాల్లో ఆమె మాట్లాడారు. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు, పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఆశ్రమ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కొమిరెల్లి మధుసూదన్, ఉపాధ్యాయురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ సౌజన్య

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జీ దేవేందర్

మందమర్రి, జనవరి 28 : రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధించేందుకు అధికారులు, కార్మికులు కృషి చేయాలని మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ సూచించారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం బెల్లంపల్లి రీజియన్ రక్షణాధికారి రఘుకుమార్, ఏరియా ఏఎస్‌వో రవీందర్‌తో కలసి రక్షణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గనుల్లో పని పని స్థలాలను నిశితంగా పరిశీలించిన తర్వాత విధులు నిర్వహించడం మంచిదని సూచించారు. ఎప్పటికప్పుడు సూపర్‌వైజర్లు పనిస్థలాలను పరిశీలించి, కార్మికులను విధులకు అనుమతించాలని వివరించారు. ఈ సమావేశంలో ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, అన్ని గనుల రక్షణాధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మందమర్రి జీఎం దేవేందర్

ఈఎస్ఐ దవాఖానలో నిరసన

కాగజ్‌నగర్, జనవరి 28: కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్ఐ దవాఖానలో వైద్య సిబ్బంది మంగళవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, ఈఎస్ఐ దవాఖానలను సొసైటీ దవాఖానలుగా మార్చడానికి కుట్ర జరుగుతోందన్నారు. సొసైటీ దవాఖానలు వద్దని, ఈఎస్ఐ దవాఖానలు కొనసాగించాలని నినదించారు. ఇక్కడ ఈఎస్ఐ దవాఖాన సూపరింటెండెంట్ జగన్, సిబ్బంది ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఈఎస్ఐ దవాఖానలో నిరసన తెలుపుతున్న సిబ్బంది

పర్మిట్ కర్రతో పనులు చేసుకోవాలి

మాట్లాడుతున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్

కాసిపేట, జనవరి 28 : వడ్రంగులు పర్మిట్ కర్రతో పనులు చేసుకోవాలని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బీ ప్రవీణ్ నాయక్ స్పష్టం చేశారు. ముత్యంపల్లి సెక్షన్ కొండాపూర్‌లో మంగళవారం ముత్యంపల్లి, ధర్మారావుపేట సెక్షన్ పరిధిలోని వడ్రంగులతో సమావేశం నిర్వహించారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఇండ్లను సోదా చేసినప్పుడు పర్మిట్ లేని కర్ర దొరికితే కర్ర కోసే యంత్రాన్ని జప్తు చేస్తామని, అలాగే చట్టపరమైన చర్యలు తీసుకొని, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ మధ్య ధర్మారావుపేట సెక్షన్ పరిధిలో పర్మిట్ లేని కర్ర వాడిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు యంత్రాలు జప్తు చేసి, జరిమానా విధించామన్నారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కుమారస్వామి, శ్రీధర్, రెండు సెక్షన్ల పరిధి వడ్రంగులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బెల్లంపల్లి, జనవరి 28 : రాష్ట్రస్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ) విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దూట శ్రీధర్ తెలిపారు. నిర్మల్ జిల్లా నేరడిగొండలో 27న జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో ఏ శ్రీహర్షవర్ధన్, డీ విశ్వతేజ, బీ వర్షిత్, డీ ఆసిత్, ఎస్ సంకిత్, బీ సాయి, రిషేంద్రవర్మ, ఎన్ రుషికేశ్ ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏఎంసీ గ్రౌండ్‌లో 29 నుంచి 31 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్‌తో పాటు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఫణి రాజు అభినందించారు. పీఈటీలు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ అందజేస్తున్న ఎన్‌పీసీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేందర్

మహిళలు స్వయం ఉపాధి పొందాలి

తాండూర్, జనవరి 28 : మహిళలు కుట్టు మిషన్‌తో పాటు, ఇతర రంగాలపై ఆసక్తి పెంచుకొని స్వయం ఉపాధి పొందాలని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేందర్ పేర్కొన్నారు. మంగళవారం భవన నిర్మాణ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి లేబర్ ఆఫీసర్ సుకన్య, ప్రోగ్రాం ఇన్‌చార్జి నీర్ల తిరుపతి, శిక్షకురాలు వసుంధర పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల రైలు కిందపడి ఇద్దరి ఆత్మహత్య

బెల్లంపల్లి/మంచిర్యాల అర్బన్, జనవరి 28 : కుటుంబ కలహాలతో రైలు కిందపడి ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నెన్నెల మండలంలో చోటుచేసుకున్నది. జీఆర్పీ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నెన్నెల మండలం మాడెమ్మవాడకు చెందిన ఎగ్గం గోపాల్(28) సొంతంగా ఆటో నడుపుకుంటూ బతుకుతున్నాడు. అదే గ్రామానికి చెందిన వినీతతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కొడుకు, బిడ్డ ఉన్నారు. కొంతకాలంగా ఇద్దరి మధ్యగొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వినీత పుట్టింటికి వెళ్లింది. కులపెద్దలు పంచాయతీ నిర్వహించడంతో మూడు రోజుల కితమే అత్తగారింటికి వచ్చింది. మంగళవారం మరోసారి గొడవలు జరుగడంతో మనస్థాపికి గురైన గోపాల్ ఆటోలో మంచిర్యాలకు వచ్చి, ఏసీసీ వెనుకల ఉన్న రైల్వే ట్రాక్ వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మందమర్రిలో ఒకరు..

మందమర్రి, జనవరి 28 : మందమర్రి పట్టణంలోని జాతీయ రైల్వేట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కింసారం సంపత్ మంగళవారం తెలిపారు. మృతుడి వద్ద ఆధారాలు లేవని, చాతిపై రెండు పాత గాయపు మరకలున్నాయని, ఆకుపచ్చ చెక్స్ ఫుల్ షర్ట్, బ్లూకలర్ జీన్ పాయింట్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. కారణాలు తెలియరాలేదని, మృత దేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ దవాఖాన మార్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 83285 12176 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. జీఆర్పీ ఎస్ఐ మహేందర్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మోసం చేసినందుకు 20 ఏండ్ల జైలు

రెబ్బెన, జనవరి 28: మహిళను పెండ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తికి 20 ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.50వేల జరిమానా విధిస్తూ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ తీర్పునిచ్చారు. రెబ్బెన సీఐ బుద్ధె స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరిగుడ గ్రామానికి చెందిన ఓ మహిళ భర్తతో విడాకులు తీసుకొని కూలీ పనులు చేసుకుంటూ తల్లి ఇంట్లో ఉంటోంది. ఈ క్రమంలో బాధితురాలి అన్న స్నేహితుడు దుగ్గపూర్ గ్రామానికి చెందిన జక్కుల శివకుమార్ పలుమార్లు ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో సదరు మహిళను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారం చేశాడు. బాధితురాలి కుటుంబ సభ్యులు పెండ్లి చేసుకోవాలని అడగగా, నిరాకరించి ఇష్టారీతిన తిట్టాడు. ఈ క్రమంలో బాధితురాలు 17సెప్టెంబర్2020లో ఠాణాలో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ దీకొండ రమేశ్ కేసు నమోదు చేశారు. పీపీ జగన్మోహన్‌రావు, సీడీవో, లైజనింగ్ ఆఫీసర్ పీ రాంసింగ్ సాక్షులను కోర్టులో హాజరు పర్చగా నేరం రుజువైంది. దీంతో నిందితుడు జక్కుల శివకుమార్‌కి 20 ఏండ్ల జైలుశిక్షతోపాటు రూ.50వేల జరిమానా, ఏ2గా భాగ్య (నిందితుడి తల్లి), ఏ3 జక్కుల గట్టయ్య(నిందితుడి తండ్రి), ఏ4 బొన్కూర్ శిరీష (నిందితుడి చెల్లి)కి చెరో రూ.5,200 జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన ప్రస్తుత డీఎస్పీ చిత్తరంజన్, సీఐ బుద్ధె స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్‌ను ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు అభినందించారు.

బైక్ నుంచి పడి ఒకరి మృతి

హాజీపూర్, జనవరి 28 : మండలంలోని గుడిపేట శివారు ఎల్లంపల్లి ప్రాజెక్టు మూలమలుపు వద్ద మంగళవారం బైక్ నుంచి కిందపడి పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామానికి చెందిన కందుల నాగరాజు (27) మృతిచెందినట్లు ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. ఈ నెల 27న నాగరాజు బైక్‌పై తన సొంత గ్రామం లక్ష్మీపూర్ వెళ్లి, మంగళవారం ఎల్కపల్లికి తిరుగుపయణమయ్యాడు. ఈ క్రమంలో గుడిపేట శివారు మూలమలుపు వద్ద కిందపడిపోగా, తలకు తీవ్ర గాయమై, అక్కడిక్కడే మృతి చెందాడు. తల్లి కందుల స్వరూప ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముగ్గురిపై కేసు

రెబ్బెన, జనవరి 28: మండలంలోని పుంజుమేరగూడ గ్రామానికి చెందిన గుర్లె సంతోష్‌కు చెందిన ఎద్దును ఎత్తుకెళ్లేందుకు గంగాపూర్ గ్రామానికి చెందిన జిల్లా వెంకటేశ్, సోగాల ప్రశాంత్, నంబాలకు చెందిన గోలె మల్లేశ్ యత్నించారు. ఈ క్రమంలో సంతోష్ వారిని అడ్డుకుని స్థానికుల సాయంలో ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

పేకాట ఆడుతున్న ఐదుగురిపై..

కెరమెరి, జనవరి 28: కెస్లాగూడ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుంపుల విజయ్ తెలిపారు. మంగళవారం పక్కా సమాచారం మేరకు గాలిస్తుండగా.. పేకాట ఆడుతూ ఐదుగురు పట్టుబడ్డారని తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3,110 నగదుతోపాటు మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేశామన్నారు.

దవాఖాన నిర్మాణం పేరిట మొరం రవాణా

138 సర్వే నంబర్‌లో మొరం తవ్విన ఆనవాళ్లు

భీమారం, జనవరి 28 : దవాఖాన నిర్మాణం పేరిట మండల కేంద్రంలోని 138 సర్వే నంబర్ నుంచి అక్రమంగా మొరం రవాణా సాగుతున్నది. రాత్రి వేళ తవ్వకాలు జరుపుతున్నట్లు స్థానికులు తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఈ స్థలం పక్కడే క్రీడా మైదానానికి రెవెన్యూ అధికారులు ఐదెకరాలు కేటాయించారు. ఆర్ఐ స్రవంతి ఆధ్వర్యంలో హద్దులు కేటాయించిన విషయం తెలిసిందే. కాగా, ఇక్కడే మొరం తవ్వకాలు జరిపినట్లు అనవాల్లూ ఉన్నాయి. ఈ విషయంపై తహసీల్దార్ సదానందంను వివరణ కోరగా.. దవాఖాన నిర్మాణంతో పాటు, మోడల్ ఇందిరమ్మ ఇల్లు కోసం మాత్రమే అనుమతులు ఉన్నాయని తెలిపారు. జేసీబీ పెట్టి అక్రమంగా మొరం తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దవాఖాన మూసుగులో మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తహసీల్దార్ ఎదుట ముగ్గురి బైండోవర్

జన్నారం, జనవరి 28 : డివిజన్‌లోని జన్నారం, గోండుగూడ బీట్ల నుంచి అక్రమంగా కలప తరలించిన జన్నారం గ్రామానికి చెందిన ఖదీర్‌ఖాన్, మాదస్ మల్లేశ్, కే శ్రీనివాస్‌ను స్థానిక తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి ఎదుట మంగళవారం బైండోవర్ చేసినట్లు